# కర్నూలు | నంద్యాల

# వార్త

9 ఫిబ్రవరి 2026 సోమవారం పేజీలు 4


# క్యాబ్ బుకింగ్ తరహాలో.. డ్రోన్ సేవలు అందుబాటులోకి



**నంద్యాల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధిః** క్యాబ్ బుక్‌చేసుకున్నంత సులభంగా వ్యవసాయ అవసరాల కోసం డ్రోన్ సేవలు వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి తెలిపారు. కలెక్టర్ చాంబర్‌లో డ్రోన్ సేవలకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ప్లేసో ్టర్‌లో అందుబాటులో ఉన్న యుబరైజేషన్ అఫ్ కిసాన్ డ్రోన్ యాప్ ద్వారా లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి డ్రోన్ సేవలు సులభంగా బుక్ చేసుకోవచ్చని తెలిపారు. ఈడ్రోన్ సేవల ద్వారా పురుగుమందులు, ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ భూములపై చల్లే సౌకర్యం ఉందని దీని వల్ల సమయం, కూలీల వ్యయం గణనీయంగా ఆదా అవుతుందనా ్నరు. ఒకే యాప్‌లో అనేక వ్యవసాయ సేవలు పొందేఅవకాశం ఉందనా ్నరు. రైతులకు మరింత సౌలభ్యం కల్పించేదిశగా ప్రతి ప్రాంతంలో అద్దెకు డ్రోన్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# దర్జాగా.. ప్రభుత్వ భూమి.. కబ్జా..!

- నాలుగు ఎకరాల బంజరు భూమి ఆక్రమణ
- ప్రభుత్వ భూమిలో వాముదొడ్లు, బేస్ మట్టాల నిర్మాణం
- రెవెన్యూ, పోలీసు అధికారుల రంగప్రవేశం
- ఆక్రమణలు తొలగిస్తామన్న అధికారులు
- అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు ఇస్తామని హామీ
- ఆక్రమణలు తొలగిస్తారా.. అలాగే ఉంచుతారా



**మంత్రాలయం మండలంలో ప్రభుత్వ భూములకు రక్షణ కరువయ్యింది. గత కొద్ది నెలల క్రితం పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో పట్టా భూమిని కొందరు అక్రమార్కులు కబ్జా చేయడంతో వెంటనే మేలుక్కొన్న రెవెన్యూ అధికారులు ఆఘమేఘాలపై స్పందించి ఆక్రమణకు గురైన భూమిని యజమానులకు చెందేవిధంగా చేశారు. ఈ సంఘటన మరవకముందే మరో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఇందులో ఆక్రమణదారులు ఏకంగా ప్రభుత్వ భూమిలో ఎటువంటి, ఎవరి అనుమతులు లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. సమాచారం తెలుసుకున్న రెవెన్యూ, పోలీసులు రంగప్రవేశం చేసి నోటీసులు అందజేశారు. వివరాల మేరకు...**



**మంత్రాలయం, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త :** మండలంలోని మాధవరం తాండ గ్రామంలో సర్వేనం. 588బీలో 4.60 ఎకరాల బంజరు భూమి ఉంది. ఇందులో గత వైసీపీ ప్రభుత్వంలో ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించి ఒక్కొక్కరికి ఒకటిన్నర సెంటు చొప్పున సుమారు 18 మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేసి గృహాల నిర్మాణం చేపట్టింది. ఇందులో నాలుగు ఎకరాలు మిగిలింది. ఇదే అదునుగా భావించిన గ్రామానికి చెందిన కొంతమంది అక్రమార్కులు ఈ ప్రభుత్వ భూమిపై కన్నేశారు. ఎలాగైనా ఈ భూమి ఆక్రమించుకోవాలని తలంచారు. అనుకున్నదే లేటుగా గ్రామానికి చెందిన రవినాయక్, రామునాయక్, బాపులేష్, హనుమంతునాయక్, వెంకటేష్‌నాయక్, జాన్‌నాయక్ తదితర సుమారు 20 మంది ఈ ప్రభుత్వ భూమిలో ఇంటి నిర్మాణానికి బేస్‌మట్టాల నిర్మాణం, వాముదొడ్లు, దిబ్బలను వేసి ఈ భూమి మాదే అంటూ చెప్పేశారు. ఇప్పటివరకు నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. సమాచారం తెలుసుకున్న తహసీల్దార్...

• వివరాలు 2లో



# శ్రీగిరిలో వైభవంగా.. ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు..!





**శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో నవాహ్నిక దీక్షతో పదకొండు రోజుల పాటు జరగబోయే మహ శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆదివారం నుండి వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రాంగణములోని ఉత్సవ ప్రారంభ కార్యక్రమాలు ఆగమశాస్త్రానుసారం జరిపించబడ్డాయి. ఈప్రారంభ పూజలో ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు పి. రమేష్‌నాయుడు, శ్రీశైలం దేవస్థానం ఈఓ యం. శ్రీనివాసరావు దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఉత్సవ నిర్వహణలో భాగంగా ముందుగా కార్యనిర్వహణాధికారి, స్థానాచార్యులు, అర్చకస్వావ ులు, వేదపండింతులు, అదికారులు సంప్రదాయ బద్ధంగా ఆలయప్రాంగణములోని స్వామివార్ల యాగశాల ప్రవేశం చేసారు. ఆలయ ప్రవేశం చేసిన వెంటనే వేదపండింతులు చతుర్వేద పారాయణలు చేసి వేదస్వస్తి నిర్వహించారు. వేదపఠనం అయిన వెంటనే స్థానాచార్యులు (ఆధ్యాపకులు)వారు లోకక్షేమాన్నికాంక్షిస్తూ బ్రహ్మోత్సవ సంకల్పాన్ని పఠించారు. దినికే శివసంకల్పం అనిపేరు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌబాగ్యలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించ కుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికి ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని దేశ ప్రజలందరు సుఖశాంతు లతో ఉండాలంటూ ఆలయ అర్చకులు, వేద పండింతులు సంకల్పం చేసారు. సంకల్ప పఠనం తరువాత చండీశ్వరపూజ జరిపించ బడింది. ఈబ్రహ్మోత ్స వాలు సృష్టికర్తఅయిన బ్రహ్మదేవుని ఆధ్వర్యంలో క్షేత్రపాలకుడైన వీరభద్రస్వామి పర్యవేక్షణలో, శివపరివార దేవతలతో ఒకరైన చండీశ్వరుని నాయకత్వంలో నిర్వహించబడు తాయని చెప్ప బడుతోంది. చండీశ్వరపూజ తరువాత కంకణా లకు (రక్షబంధనాలకు) శాస్త్రోక్తంగా పూజాదికాలు జరిపించబడ్డాయి. తరువాత ధర్మకర్తల మండలి ఆద్యక్షులు, కార్యనిర్వహణాదికారి వారు కంకణాన్ని ధరించారు. తరువాత ఋత్విగ్వరణం నిర్వహించ బడింది. బ్రహ్మోత్స వాలలో ఆయా వైదిక కార్యక్రమాలు నిర్వ హించమని ఋత్వికులను ఆహ్వ నిస్తూ వారికి దీక్షావస్త్రాలను అందజేసే కార్యక్రమానికే ఋత్వి గ్వరణం అని పేరు. బ్రహ్మోత్స వాలలో మొదటిరోజు సాయంకాలం జరిగే ఈ





• వివరాలు 2లో

## నేటి ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

**: రాష్ట్రస్థాయి సీఎం కాన్ఫరెన్స్ కారణం అర్జీలు ఇవ్వడానికి కలెక్టరేట్‌కు రాకూడదని సూచన..**



**కర్నూలు, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త :** ఈ నెల 09వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించాల్సి న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం-పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను రాష్ట్రస్థాయి కాన్ఫరెన్స్ నేపథ్యంలో రద్దు చేసినట్లు.. జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. పోలీస్ క్యాంప్ ఆఫీసులో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జరిగే పోలీస్ శాఖ పిజిఆర్ఎస్ కూడా రద్దు అయినది. విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మంత్రులు, సెక్రటరీలు, హెచ్ఓడిల సమావేశం సోమవారం ఉదయం 10:30 గంటల నుంచి రోజంతా జరుగనున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు రద్దైన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని, అర్జీలు ఇవ్వడానికి కలెక్టరేట్‌కు ఎవరూ రాకూడదని సూచించారు. కాన్ఫరెన్స్ నేపథ్యంలో జిల్లా, డివిజన్, మండల స్థాయిలో కూడా పిజిఆర్ఎస్ కార్యక్రమాలు నిలిపివేసినట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో కలెక్టర్, ఎస్పీ, హెచ్ఓడిలు కలెక్టరేట్‌లో హాజరవుతారని, డివిజన్ స్థాయిలో ఆర్డీవోల ఆధ్వర్యంలో డివిజన్ అధికారులు ఆర్డీవో కార్యాలయం నుంచి పాల్గొనాలని పేర్కొన్నారు. మండలాలు, మున్సిపాలిటీలలో తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు సంబంధిత కార్యాలయాల్లో హాజరు కావాలని ఆదేశించారు. స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డులలో సచివాలయ సిబ్బంది తమ సచివాలయాల్లోనే ఫిజికల్‌గా పాల్గొనాలని, అన్ని స్థాయిల అధికారులు వర్చువల్ విధానంలో ఈ కాన్ఫరెన్స్‌కు తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ తెలిపారు.

## డ్రోన్ ద్వారా బహిరంగంగా మద్యం సేవిస్తున్న వ్యక్తులు అరెస్టు

**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్తః** నేరాల నియంత్రణలో భాగంగా బహిరంగ మద్యపానాన్ని కట్టడి చేసేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి డ్రోన్ సహాయంతో వివిధ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వ్యక్తులను గుర్తించి అరెస్టు చేయడం జరుగుతుందని ఆళ్లగడ్డ పట్టణ సిఐ యుగంధర్ తెలిపారు. ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణ పోలీసులు, పట్టణ పరిధిలోని వివిధ బహిరంగ ప్రదేశాల్లో మద్యంసేవించేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను ఆదివారం డ్రోన్‌లతో జల్లెడ పట్టామన్నారు. పట్టణంలోని మార్కెట్‌యార్డు సమీపంలో బహిరంగంగా మద్యం సేవిస్తున్న నలుగురు వ్యక్తులను పోలీసులు డ్రోన్ ద్వారా గుర్తించి అక్కడికి వెళ్లి వారిని పట్టుకోవడం జరిగిందన్నారు. బహిరంగ మద్యం సేవించడం నేరమని, ప్రజా భద్రతకు భంగమని వారికి తెలిపి వారిపై బహిరంగ మద్యపానం చేసినందుకు కేసు నమోదుచేసినట్లు తెలిపారు.




## రూ.. 200 కోట్లతో.. ప్రాజెక్టు..

# అభివృద్ధికి.. ప్రక్షాళన..!?


**: త్వరలోనే భవనాశి వాగు విస్తీర్ణ పనులకు శ్రీకారం**
**: భారీ వర్షాలతో నష్టపోతున్న రైతుల పంటలకు అండగా నిలవడమే లక్ష్యం**
**: విఆర్ఎస్పి, సిద్దాపురం చెరువు ద్వారా.. రైతులకు సాగునీరు సస్యశ్యామలం**
**: శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి**








**ఆత్మకూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వంలో ప్రాజెక్టులు చెరువులు అభివృద్ధి చేసి రైతులకు రెండుకారులకు సాగునీరు అందించడం లక్ష్యం అని కూటమి ప్రభుత్వం శ్రీశైలం నియోజకవర్గంలో ప్రధానమైన ప్రాజెక్టులు చెరువులపై దృష్టి సాధించనుంది ప్రతి సంవత్సరం భారీ వర్షాలతో నష్టపోతున్న రైతన్నల పంట పొలాలలో వరద నీరు చేరి రైతు కష్టపడి పండించిన పంట వరదలోనే మునిగి పోతుంది భవనాశి వాగు ఉప్పొంగి రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో రైతుల పంట పొలాలు నీటిలో మునుగుతో నష్టపోతున్న రైతన్నకు భరోసా కల్పించేందుకు ప్రాజెక్టుల అభివృద్ధి పేరుతో మరో అడుగు ముందుకు వేసింది బుడ్డా వెంగల్ రెడ్డి సిద్దాపురం చెరువు దారా ఎన్ని, వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తున్నారు పంట కాలువలు లెఫ్ట్ కెనాల్ రైట్ కెనాల్ పిల్ల కాలువలకు ఎన్ని కోట్లు ఖర్చు చేస్తుంది వీటితోపాటు వరదరాజ స్వామి ప్రాజెక్టు ద్వారా రైతులకు ఉపయోగం.. భారీ వరదలతో ఉప్పొంగి పారే ప్రాజెక్టు అభివృద్ధి కోసం రూ" 200 కోట్లతో ప్రక్షాళన చేస్తామంటూ కూటమి ప్రభుత్వం రైతులకు భరోసా కల్పిస్తున్న ప్రాజెక్టు చెరువుల అభివృద్ధిపై పాఠకులకు ప్రత్యేక కథనం.. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని కొట్టాల చెరువు గ్రామ సమీపంలోని ముని మడుగు వాగుపై నిర్మించిన విఆర్ఎస్పి ప్రాజెక్టు అభివృద్ధి పనులకు పంట కాలువల మైనర్ రిపేర్లకు రైతులకు ఆయకట్టు కింద చివరి ఎకరా వరకు సాగునీరు అందించేందుకు కూటమి ప్రభుత్వం రూ 200 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయాలని అంచనాలు వేసినట్లు సమాచారం ఈ ప్రాజెక్టు కింద పంట కాలువలు రైతు కెనాల్, లెఫ్ట్ కెనాల్, పిల్ల కాలువలు, రైతు సాగు చేసే ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు ఈ నేపథ్యంలోనే ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చే భారీ వరద నీటికి భవనాశి వాగు ఉప్పొంగి కరివేన, ఆత్మకూరు..





• వివరాలు 2లో

## పబ్లిక్ పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలి

**- జిల్లాలో 55 పరీక్షా కేంద్రాల్లో.. నిర్వహణ**
**- సీసీ కెమెరాల పర్యవేక్షణలో.. పరీక్షలు**
**- జిల్లా కలెక్టర్ జి రాజకుమారి**



**ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టంగా నిర్వహించేలా అన్నిశాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి సంబంధిత అధికారులను అదేశించారు. కలెక్టరేట్ విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు.**

**నంద్యాల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధిః** సమావేశంలో అదనపు ఎస్పీ యుగందర్‌బాబు, డిఆర్వో రాము నాయక్, మున్సిపల్ కమిషనర్ శేషన్న, డిఈవో జనార్ధన్‌రెడ్డి, డిఐఓ శంకర్ నాయక్, జిల్లా కార్మిక అధికారి బషిరున్నిసా, ఎస్ఎస్ఎ పీవో నిత్యానందరాజు, డీఈసీ సభ్యులు సునీత, సుంకన్న, మద్దిలేటి స్వామి, రమణ, శ్రీకాంత్, జీవన్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24 వరకు జరిగే ఇంటర్ పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో అన్నిపరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని ఫ్లయింగ్ స్క్వాడ్‌లకు డిప్యూటి తహశీల్దార్‌లను కేటాయించాలని డిఆర్ఓను అదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో పారిశుద్య చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనరుకు సూచించారు. ఇంటర్ మొదటి సంవత ్సరం పరీక్షలకు 15,443 మంది విద్యారు ్థలు, రెండవ సంవత ్సరం పరీక్షలకు 14,424 విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షాకేంద్రాలో ్ల లైటింగ్, తాగునీటి సౌకర్యాలు కల్పించాలన్నారు. మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పరీక్షా గదిలో గోడగడియారం ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు తగిన బందోస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను అదేశించారు. పరీక్షా కేంద్రాలకు తగిన సమయానికి చేరుకునేందుకు ఆర్టీసి బస్సులు సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులను జిల్లా కలెక్టర్ అదేశించారు. పరీక్షలు ముగిసిన వెంటనే సమాధాన పత్రాలను భద్రతతో పోస్టు కార్యాలయాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని పోస్టల్ శాఖ అధికారులను అదేశించారు. అదనపు ఎస్పీ యుగంధర్ బాబు మాట్లాడుతూ ప్రశ్నపత్రాల సెట్ నంబర్లు అందిన వెంటనే పోలీస్ ఎస్కార్ట్‌తో పరీక్షా కేంద్రాలకు ప్రశ్నపత్రాలు తరలించే ఏర్పాట్లు చేపడతామని తెలిపారు.

# కల్తీ లడ్డుపై కూటమి నాయకులది.. రోజుకో మాట..!

**కోట్లాది మంది హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్న కూటమి ప్రభుత్వం.. : మాజీ ఎమ్మెల్యే కాటసాని**



**కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం పై కూటమి ప్రభుత్వ నాయకులు రోజుకో మాట మాట్లాడుతు హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్నారని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన బనగానపల్లె పట్టణంలోని వైఎస్సార్సీపీ కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు.**

**బనగానపల్లె ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి లడ్డు ప్రసాదంలో ఎటువంటి కల్తి జరగలేదని సిబిఐ తమ నివేదికను కోర్టుకు తెలిపినప్పటికీ కూటమి నాయకులు మాత్రం దాన్ని జీర్ణించుకోలేక రోజుకో మాట మాట్లాడుతూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో లడ్డు ప్రసాదంలో నెయ్యి వాడకుండా పందికొవ్వు ఆవు కొవ్వు చేప నూనె వాడి లడ్డు తయారు చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నారా లోకేష్ ఆరోపించారని అయితే వైసిపి ప్రభుత్వ హయం లో లడ్డు తయారీలో ఎటువంటి కల్తి జరగలేదని భావించిన మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి కోర్టును ఆశ్రయించడం జరిగిందని కోర్టు ఆదేశాల మేరకె సిబిఐ తిరుపతి లడ్డుపై విచారణ చేసి అందులో ఎటువంటి కల్తి జరగలేదని నివేదిక ఇచ్చిందని అయినప్పటికీ కూటమి నాయకులు దాన్ని జీర్ణించుకోలేక ప్రసాదంపై రోజుకో మాట మారుస్తూ ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమో ప్రజలే గమనించలన్నారు. లడ్డు పై కూటమి నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజల మనసు మార్చాలని వైసిపి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. కూటమి నాయకులు చేసిన తప్పును ఒప్పుకోకపోగా తిరిగి మరల విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇదే విషయంపై గుంటూరులో కూటమి నాయకులు ఫ్లెక్సీ ఏర్పాటు చేయగా దాన్ని తొలగించేందుకు వెళ్లిన మాజీ మంత్రి అంబటి రాంబాబు పై దాడికి ప్రయత్నించారని ఆ సమయంలో ఆవేశంలో మాట్లాడిన అంబటి పై ఇంటి మీదకి వెళ్లి దాడి చేసేందుకు ప్రయత్నం చేసి ఆయన ఇళ్ళు, కార్యాలయం వాహనాలు ద్వంసం చేసారని అన్ని రోజులు వారివే ఉండవని కూటమి నేతలు అది గుర్తుంచుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎ ఆర్ డైరీ నుంచి వచ్చిన నెయ్యి ట్యాంకర్ లను వెనక్కి పంపించిన కూటమి ప్రభుత్వం తిరుపతి కి సమీపంలోని క్రషర్ మిషన్ వద్ద టాంకర్ ఉంచి అదే నెయ్యి ట్యాంకర్ లను వైష్ణవి డైరీ పేరుతో అదే నెయ్యిని వాడరని సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేక ఏదో ఒక విషయం మీద డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని ఇప్పటికైనా డైవర్ట్ పాలిటిక్స్ కు చరమగీతం పాడి అభివృద్ధి పై దృష్టి పెట్టి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్సిపి నాయకులు జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రామ్మోహన్ రెడ్డి, అబ్దుల్ ఫైజ్, సన్నల జనార్దన్ రెడ్డి, అంబటి రవికుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## భక్తులకు.. మెరుగైన సౌకర్యాలు

**మహానంది, ఫిబ్రవరి 8, ప్రభాతవార్తః** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా క్షే త్రానికి వచే ్చ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన క్షేత్రంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ప్రత్యేక క్యూలైన్లను అదనంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వేసవితాపం పెరుగుతుండడంతో భక్తులకు తాగునీరు, మజ్జిగను అందిస్తామని తెలిపారు. అనంతరం ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వర్‌రావు ప్రవచనాలు చేసే ప్రాంతాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చే భక్తులకు ఉచిత ప్రసాదం అందజేస్తామన్నారు. వారి వెంట వేదపండితులు రవిశంకర్ అవధాని, సూపరింటెండెంట్ శశిధర్‌రెడ్డి, ఏఈ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.



# హిందీ ఆధిపత్యం సాధ్యం కాదు..!

**: డా.మృణాళినిద్రావిడ భాషలకు ముప్పేమీ లేదని స్పష్టం : భాషా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలి : ప్రతి జిల్లాలో భాష అధ్యయన కేంద్రాల ఏర్పాటుకు డిమాండ్**




**కర్నూలు, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త :** ద్రావిడ భాషలపై హిందీ ఆధిపత్యం ఏనాటికీ సాగదని, ద్రావిడ భాషలకు ఎలాంటి ముప్పు లేదని కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు విభాగం కన్వీనర్ డా.మృణాళిని పేర్కొన్నారు. రాష్ట్ర మహాసభల రెండో రోజు ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ద్రావిడ భాషల సాహిత్యం ఎన్నటికీ అంతరించదని, సాహిత్యకారుల నిరంతర కృషితో అవి మరింత విస్తృతం అవుతాయని అన్నారు. భాషల మధ్య సారూప్యత పెరుగుతున్న నేపథ్యంలో భాషా ఉద్యమాలను మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని సూచించారు. రెండో రోజు మొదటి సెషన్‌కు డిఎల్ సుహాసిని సభాధ్యక్షత వహించగా, పాత శ్రీలక్ష్మి సభను నిర్వహించారు. అనంతరం జరిగిన నాలుగో సెషన్‌లో "ద్రావిడ భాషా సమాజాలు – అస్తిత్వ రాజకీయాలు" అంశంపై జిలకర శ్రీనివాస్ మాట్లాడుతూ ఫాసిజం పెరుగుతున్న పరిస్థితుల్లో ద్రావిడ భాషల ఐక్యత అనివార్యమని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ప్రగతిశీల వాదులు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశానికి జహా ఆర అధ్యక్షత వహించగా, పులిపాక శోభారాణి సభను నిర్వహించారు. "ద్రావిడ సాహిత్య ఉద్యమం రాబోతున్న దిశ" అనే అంశంపై కెంగార మోహన్ మాట్లాడుతూ ద్రావిడ భాషలపై లోతైన పరిశోధనలు జరగాలని, పాఠ్యాంశాలు మత ప్రాతిపదికన రూపుదిద్దుకోవడం లౌకిక సమాజ నిర్మాణానికి అవరోధమని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో భాష అధ్యయన కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాయలసీమ విద్యావంతుల వేదిక నాయకుడు కే రత్నం యోసేపు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో సమగ్ర మార్పులతోనే లౌకిక సమాజ నిర్మాణం సాధ్యమని అన్నారు. ఈ సదస్సులో అపర్ణ తోట, గంధం అరుణ, ఇనయతుల్లా, పీడీఎస్‌యు రాష్ట్ర నాయకుడు భాస్కర్ తదితరులు భాషల అస్తిత్వ పరిరక్షణకు ఉద్యమాలు అవసరమని అభిప్రాయపడ్డారు. అనంతరం ముగింపు సభను నిర్వహించగా, రాజ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. తాళ్లపాక యాకమ్మ సదస్సును సమీక్షించగా, సుభాషిణి ఆప్తవాక్యం అందించారు. సభను బండారు సుజాత నిర్వహించారు.

# ఇరుముడి కట్టుకుని శ్రీశైలంకు తరలివెళ్లిన శివస్వాములు



**దేవనకొండ, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొండలో శివమాల ధరించిన శివస్వాములు ఆదివారం గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకుని శ్రీశైలంకు బయలుదేరి వెళ్లారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఓం నమ:శివాయ అనే నామస్మరణతో గ్రామపురవీధుల గుండా తిరుగుతూ శ్రీశైలానికి వాహనాల్లో తరలివెళ్లారు. కొందరు శివస్వాములు పాదయాత్రగా తరలివెళ్లారు.

# రూ.. 200 కోట్లతో.. ప్రాజెక్టు.. అభివృద్ధికి.. ప్రక్షాళన..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** ప్రాంతాలలో రైతులు సాగు చేసే పంటలు నీటిలోనే మునుగుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఇరిగేషన్ అధికారులతో దాదాపు 12వేల ఎకరాలకు సాగునీరు అందించాలని ఆశయంతో విస్తీర్ణ పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు త్వరలోనే ఈ పనులు చేపట్టేందుకు భువనాశి వాగు ఆక్రమాలపై సర్వే చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం వి ఆర్ ఎస్ పి ప్రాజెక్టు మైనర్ రిపేర్లపై రూ 25 కోట్ల అవినీతి అక్రమాలపై విజిలెన్స్ అధికారులకు అప్పగిం గత వైసిపి ప్రభుత్వంలో వి ఆర్ ఎస్ పి. ప్రాజెక్టు మైనర్ రిపేరు అభివృద్ధి పనులకు జై కా నిధుల కింద రూ 25 కోట్లు నిధులు మంజూరు చేసి ప్రాజెక్టు కింద నామమాత్రపు మైనర్ రిపేర్ పనులు చేపట్టి భారీ స్థాయిలో అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదులు వెళ్లినట్లు సమాచారం కోట్లాది రూపాయలు రైతుల కోసం ఖర్చు పెట్టాల్సిన ఆ నిధులు ఎవరి జోబుల్లోకి వెళ్లాయి ఆ అవినీతిపై కొమ్ముకాసిన ప్రతి ఒక్కరిని వదిలే ప్రసక్తే లేదంటూ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవతో 25 కోట్ల అవినీతి అక్రమాలపై విజిలెన్స్ అధికారులకు నివేదికలు వెళ్లినట్లు సమాచారం బుడ్డా వెంగళ రెడ్డి సిద్దాపురం చెరువు అభివృద్ధికి రూ 82 కోట్లు ప్రణాళికలు సిద్ధం శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో ఎన్నో సంవత్సరాల నుంచి రైతులకు రెండు కారు పంటలకు సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో బుడ్డా వెంగళరెడ్డి సిద్దాపురం చెరువు అభివృద్ధి మైనర్ రిపేరు పంట కాలువలు పిల్ల కాలువలు రైట్ కెనాల్ లెఫ్ట్ కెనాల్ పనులతో పాటు స్టేజ్1 పంప్ హౌస్ నుంచి స్టేజ్ 2 పంపు హౌస్ వరకు రహదారి మార్గం అండర్ పాస్ విద్యుత్ లైన్లు ఎన్టీఆర్ గార్డెన్ ఆహ్లాదకరమైన పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా 82 కోట్లకు పైగా అంచనాలు వేసి దాదాపు సిద్దాపురం చెరువు కట్ట కింద 28 వేల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి రైతు శ్రేయస్సు కోసం పాటుపడుతున్నారు నియోజకవర్గంలో అతి త్వరలోనే ప్రక్షాళనతో కూడిన ప్రాజెక్టు చెరువుల అభివృద్ధి కోసం పాటుపడితే రాబోయే భావితరాలలో పంట నష్టం భారీ వరదలను నివారించే విధంగా ముందస్తు చర్య తీసుకునేవారు కూటమి ప్రభుత్వం అవుతుందని రైతులు నియోజకవర్గ ప్రజలు తెలియజేస్తున్నారు

# దర్జాగా.. ప్రభుత్వ భూమి.. కబ్జా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** రమాదేవి గ్రామస్తులు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూమి వివరాలు సేకరించాలని వీఆర్వో రంగస్వామిని ఆదేశించారు. వీఆర్వో ప్రభుత్వ భూమి వద్దకు వెళ్లి వివరాలు సేకరించారు. 20 మంది ఎటువంటి అనుమతులు లేకుండా ఆక్రమించినట్లు తెలుసుకున్నారు. తహసీల్దార్ ఆదేశానుసారం మాధవరం పోలీసులు అక్రమదారులను పిలిపించి విచారణ చేశారు. వెంటనే ప్రభుత్వ భూమిలో ఇళ్ల నిర్మాణాలను ఆపాలని తెలిపారు. గ్రామంలో ఎవరైనా సొంత స్థలం, ఇల్లు లేకుండా ఉంటే సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని అర్హులైన వారిని గుర్తించి ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తామని తహసీల్దార్ తెలిపారు. ప్రభుత్వ అధికారుల అనుమతులు లేకుండా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు అక్రమ నిర్మాణాలను తొలగిస్తారా లేక ఒత్తిళ్లకు తలొగ్గి అలాగే ఉంచుతారా వేచి చూడాల్సిందే....

**– తహసీల్దార్ రమాదేవి వివరణ.....**

ఈ విషయంపై తహసీల్దార్ రమాదేవిని ప్రభాతవార్త వివరణ కోరగా, ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వ్యక్తులను గుర్తించినట్లు తెలిపారు. ఆక్రమణలు తొలగించి గ్రామంలో అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తామన్నారు.

# శ్రీగిరిలో వైభవంగా.. ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఎంతో ప్రాముఖ్యత వుంది. ఆలయప్రాంగణంలో ప్రధాన ధ్వజస్థంభం మీదా పతాకావిస్కరణ చేయడమే ఈ ధ్వజారోహణ. ఈ కార్యక్రమంలో ఒక కొత్త వస్త్రం మీద పరమశివుని వాహనమైన నందీశ్వరుని చిత్రికరిస్తారు. దినికే నంది ధ్వజపటం అని పేరు. దీనిని ధ్వజస్తంభం మీదా కట్టేందుకు నూలుతో చేసిన ప్రత్యేక తాడును సిద్ధం చేస్తారు. తరువాత నందిధ్వజపటాన్ని ఊరేగిం పుగా ధ్వజస్తంభం వద్దకు తెచ్చి చండీశ్వరస్వామి సమక్షంలో పూజాదికాలు నిర్వహించారు. భేరీపూజ కూడా నిర్వహించ బడింది. ఈ భేరీపూజలో డోలు వాధ్యానికి పూజదికాలు జరిగాయి. తరువాత నాదస్వరంపై ఆయా రాగాల అలాపనతో ఆయా దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తారు. చివరగా ధ్వజ పటాన్ని ధ్వజస్తంభంపై ఎగురవేసారు. ధ్వజస్తంభం మీదా ఎగిరే ఈ నందిపతాకమే సకల దేవతలకు, యక్ష, గంధర్వ గుణాలకు ఆహ్వానం అన్నమాట. ఈ ఆహ్వానంతో విచ్చేసిన దేవతలకు నిర్ణీత స్థలాలు కేటాయించి, రోజూ పద్దతి ప్రకారంగా వారికి నివేదన సమర్పిస్తారు. బ్రహ్మోత్సవ సమయంలో దేవతలంతా క్షేత్రంలోనే వుంటూ ఉత్సవాన్ని తిలకిస్తారని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**చాగలమర్రి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986-87కు చెందిన పూర్వపు విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ప్రస్తుతం హెచ్‌ఎం జీవయ్య అధ్యక్షతన ఆదివారం ఉత్సాహంగా జరుపుకున్నారు. దాదాపు 40 సంవత్సరాల తరువాత 90 మంది చిన్ననాటి మిత్రులు ఒకేవేదికపై చేరి ఒకరినొకరు పలకరించుకుంటూ ఆత్మీయతో సంతోషంగా గడిపారు. హెచ్‌ఎం జీవయ్యతో పాటు అప్పటి గురువులైన శివారెడ్డి, సి వెంకటరరెడ్డి, మధుసూధనశర్మ, క్రిష్ణయ్య, నరసింహుడులను పూర్వ విద్యార్థులు పూలమాలలతో శాలువలతో ఘనంగా సన్మాంచారు. అలాగే దివంగతులైన ఉపాధ్యాయులు, తమ సహచర విద్యార్థులకు మౌనం పాటించి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం తమ అత్మీయతకు గుర్తుగా ఆత్మీయతతో మెమోంటోలను అందజేశారు. ఈకార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు సీనియర్ జర్నలిస్టు గోపాల్‌రెడ్డి, ఫైనాన్సియర్ మధు, అసిస్టెంట్ ప్రొఫెసర్ కిరన్‌కుమార్, ఎఎస్‌ఐ నాగన్న, ఎక్సైజ్ ఎస్‌ఐ రామచంద్రుడు, పోస్టుమాస్టరు కెవి రమణయ్య, కండక్టర్ అదోని బాష, గోపాల్‌రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ మాలిక్, పీడీ సత్యబాబు, శ్రీనివాస బట్టల షోరూం యజమాని జగదీష్, అస్వయుద్దీన్, డి బాష, సహచర విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**– సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపు**




**మంత్రాలయం, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త;** ఈనెల 12వ తేదీన చేపట్టే దేశ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మంత్రాలయంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశాన్ని మండల కార్యదర్శి లక్ష్మన్ననాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్‌యాదవ్, సుదర్శన్ పాల్గొని మాట్లాడారు. ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాజ్యాంగ వ్యవస్థల్ని లౌకికవాదాన్ని నిర్వీర్యం చేస్తూ దేశంలోని రైతులు, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ రాక్షస పరిపాలన చేస్తోందన్నారు. కార్మికులకు నష్టం కలిగించేవిధంగా 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా చేసి కార్మికుల హక్కులను హరించేవిధంగా చేసిందన్నారు. రైతులకు నష్టం కలిగించే వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తూ పరోక్షంగా నూతన వ్యవసాయం మార్కెటింగ్ విధానం పేరిట రైతులు పండించుకున్న ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు రానీయకుండా రైతులకు నష్టం కలిగేటట్లు చేస్తోందన్నారు. ప్రస్తుతం నాలుగు లేబర్ కోడ్‌లు అమలు చేసే దిశగా ప్రయత్నం చేస్తుందన్నారు. వెంటనే వాటిని రద్దు చేయాలన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం అమలయ్యేలా చూడాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఎమ్మిగనూరు పట్టణ కార్యదర్శి రంగన్న, పెద్దకడబూరు మండల కార్యదర్శి వీరేష్, పెద్దకడబూరు పట్టణ కార్యదర్శి చంద్ర, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి టి.థామస్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎం.రాజు, చిన్నకడబూరు గిడ్డయ్య పాల్గొన్నారు.


# బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరం

**– మంత్రాలయం ఎస్ఐ మల్లికార్జున**



**మంత్రాలయం, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త;** ప్రస్తుత సమాజంలో బాలికలకు బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని మంత్రాలయం ఎస్ఐ మల్లికార్జున అన్నారు. ఆదివారం మండలంలోని చెట్నహళ్లి గ్రామంలోని ప్రజలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. గ్రామంలో అందరూ కులమతాలకు అతీతంగా అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండాలన్నారు. ఎవరు కూడా నేరాలకు పాల్పడరాదన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాజంలోని మహిళలను గౌరవించడం నేర్చుకోవాలన్నారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెస్త ఆంజనేయులు, ఎంపీటీసీ రామాంజినేయులు, టీడీపీ నాయకులు చేపల నాగేష్, తిక్కస్వామి, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులకు అక్రమ విద్యుత్ చౌర్యం



**రుద్రవరం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**

మండలంలోని నక్కలదిన్నె గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఓ నిర్మాణానికి అక్రమంగా విద్యుత్ చౌర్యం వినియోగిస్తున్నారు. గ్రామంలో ఇటీవల నూతనంగా నిరి ్మస్తున్న ఓ నిర్మాణానికి కొందరు విద్యుత్ స్థంభం నుంచి విద్యుత్‌ను తీసుకొని కట్టడాలకు ఉపయోగించే రాతిబండలను కోసేందుకు విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారు. ఇలా అక్రమంగా విద్యుత్‌ను వాడడం వల్ల గ్రామంలోని కుటుంబాలు ఎన్నో అవస్థలు పడుతున్న దుస్థితి ఏర్పడుతుందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అక్రమంగా విద్యుత్‌ను వాడడం వల్ల పలుమార్లు విదు ్యత్ కోతలు ఏర్పడడమే కాక ఎన్నోనష్టాలకు గురవుతున్నామని గ్రామస్థులు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి అక్రమ విద్యుత్ చౌర్యానికి పాల్పడుతన్నవారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**అక్రమ విద్యుత్ వాడుతున్నారని నా దృష్టికి రాలేదు – ఏఈ రాజశేఖర్:** నక్కలదిన్నె గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కట్టడాలకు అక్రమంగా విద్యుత్‌ను వాడుతున్నారన్న విషయం నా దృష్టికి రాలేదు. అక్రమంగా విద్యుత్‌ను వాడుతున్నారన్న దానిపై విచారణ చేసి ఖచ్చితంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడినవారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటాం.

# సుప్రీంకోర్టు క్లీన్‌చిట్ ఇచ్చినా వైసీపీపై అసత్య ప్రచారాలు మానుకోలేదు

**– మాజీ ఎమ్మెల్యే గంగుల నాని**



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** తిరుమల లడ్డు ప్రసాదాన్ని కూటమి ప్రభుత్వ నేతలు కుటీల రాజకీయం చేస్తున్నారని సుప్రీంకోర్టు క్లీన్‌చిట్ ఇచ్చినా వైసీపీపై అసత్యప్రచారాలు మానుకోలేదని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తిరుమల లడ్డు ప్రసాదం నెయ్యిలో ఎలాంటి కల్తీ జరగలేదని సుప్రీంకోర్టు క్లీన్‌చిట్ ఇచ్చినప్పటికి కూటమి నేతలు ఎందుకు రాజకీయం చేస్తున్నారో తమకు అర్థం కావడం లేదన్నారు. తిరుమల లడ్డులో కల్తీ జరగలేదన్న విషయం తెలిసినప్పుడు హిందూవుగా సంతోషించాలని గానీ పనిగట్టుకొని విషప్రచారం చేస్తు డైవర్టు రాజకీయాలు చేస్తున్నారన్నారు. సాక్షాత్తు శ్రీవెంకటేశ్వరస్వామి వారికి కూటమి నేతలకు మంచి బుద్దిని ప్రసాదించాలని కోరుతున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటి సిఎం పవన్ కళ్యాన్‌లు ఇప్పటికైనా తిరుమల ప్రసాదం విషయంలో లేనిపోని విమర్శలు చేయకుండా మానుకోవాలన్నారు. ఆళ్లగడ్డలో టీడీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇసుక, మట్టి, చికెన్ తదితర వాటిపై దందా చేస్తు టీడీపీ నేతలు దోచుకుంటున్నారన్నారు. అలాగే ఉయ్యాలవాడ మండలం గోవిందపల్లెలో సోలార్ యజమాన్యంను ఎమ్మెల్యే అనుచరమని కమిషన్ కోసం బెదిరించారని వాళ్ళ పత్రికల్లోనే వచ్చాయని తెలుసుకోవాలన్నారు. సోలార్ యజమాన్యం కేంద్ర మంత్రి అమిత్‌షా దృష్టికి తీసుకుపోగా అక్కడి నుండి అదేశాలు వస్తే తప్ప పోలీసుల యంత్రాంగంలో కదలికలు లేకపోవడం శోచనీయమన్నారు. డైవర్టు రాజకీయాలతో వ్యవస్థలను టీడీపీ నేతలు నాశనం చేస్తున్నారని వారికి ప్రజలే బుద్ధిచెబుతారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వైసీపీ నేతలు మాదం చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# చదరంగం క్రీడ మేధాశక్తికి పదునుపెట్టి విద్యార్థుల్లో ఏకాగ్రత పెంచుతుంది




**నంద్యాల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** చదరంగం క్రీడా మేధాశక్తిని పదునుపెట్టడంతో పాటు విద్యార్థుల్లో ఏకాగ్రత ఇనుమడింప చేస్తుందని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డా.రవికృష్ణ పేర్కొన్నారు. ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి పర్యవేక్షణ లో ఆదివారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద అడిటోరియంలో 19 సంవత్సరాల బాల బాలికల ఓపెన్ చెస్ టోర్నమెంట్‌ను జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డా.రవికృష్ణ, జిల్లా క్రీడాధికారి కిశోర్ చదరంగం బోర్డుపై పావులు కదిలించి లాంచనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ క్రీడల ద్వారా గెలుపోటములను స్వీకరించే ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. గెలిచినవారు మళ్లీ గెలవాలని ఓటమి చెందినవారు నిరంతరం సాధన ద్వారా భవిష్యత్తులో గెలుపు సాధించడానికి కృషిచేయాలని కోరారు. రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈపోటీల్లో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో నంద్యాల జిల్లా తరుపున పాల్గొంటారన్నారు. ఈకార్యక్రమంలో సత్యసాయి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మణికంఠరెడ్డి, జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజు రమేష్, చక్రవర్తి, కోశాధికారి శ్రీనివాస్, క్రీడాకారులు, వారి శిక్షకులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో మరమ్మత్తులు

**– తెదేపా నాయకులు నాగేశ్వర్‌రెడ్డి**



**రుద్రవరం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మండలంలోని నక్కలదిన్నె, తిప్పారెడ్డి పల్లె గ్రామాలకు వెళ్లె రహదారిని నూతనంగా సొంత నిధులతో మరమ్మత్తులు చేయడం జరిగిందని ముత్తులూరు టీడీపీ నాయకులు నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన తెలిపిన వివరాల మేరకు గత కొన్ని సంవత్సరాలుగా ముత్తలూరు పొలిమేరలోని తిప్పారెడ్డి పల్లె నక్కలదిన్నె గ్రామాలకు వెళ్లె రహదారి పూర్తిగా దెబ్బతినడం జరిగిందన్నారు. దీంతో అటు రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదరయ్యేవనా న్రు. అహోబిల లక్ష్మీనరసింహాస్వామి పార్వేట ఉత్సవాల్లో భాగంగా రెండవ విడతగా నక్కలదిన్నె నుండి ఇదేరహదారి వెంట పోయలు, స్వామివారి పల్లకీని మోసుకువచ్చే క్రమంలో ఎన్నో ఇబ్బందులు, ఒడిదుడుకులు అవస్థలు పడడం జరుగుతుందన్నారు. అటు రైతులను, స్వామివారి రాకను దృష్టిలో ఉంచుకొని తన సొంత నిధులతో రోడ్డుకు మరమ్మత్తు పనుల్లో భాగంగా ఒక నూతన కల్వర్టును ఏర్పాటు చేసి గ్రావెల్‌ను తోలి చదునుచేయడం జరిగిందన్నారు. మానవత్వంతో రహదారిని సొంత నిధులతో మరమ్మత్తులు చేసినందుకు పలువురు రైతులు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తునా న్రు.

# పూర్వపువిద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**వెల్దుర్తి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**

బ్రహ్మగుండం రహదారిలో ఉన్న బిఆర్ఎస్ ఫంక్షన్ హాల్‌లో 1988-89వ బ్యాచ్‌కు చెందిన పదోతరగతి పూర్వపు విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. వెల్దుర్తి జిల్లాపరిషత్ హైస్కూల్‌లో చదువుకున్న పూర్వపువిద్యార్థులు దాదాపు 100మంది ఈ ఆత్మీయ సమావేశానికి హాజరయ్యారు. దాదాపు 50 సంవత్సరాలు దాటిన వయస్సులో ఒకరినొకరు కలుసుకొని తమ జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఒకరి యోగక్షేమాలు మరొకరు తెలుసుకున్నారు. ముందుగా ఈ బ్యాచ్‌లో చనిపోయిన వారి ఆత్మశాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అందరు కలిసి భోజనాలు చేశారు. రాబోవు రోజుల్లో తమ మిత్రులు ఎవరైతే చనిపోయారో ఆ కుటుంబాలను తమ వంతు ఆదుకుంటామన్నారు. ఇదివరకు సైతం తాము ఆదుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపువిద్యార్థులు భారతి, మద్దమ్మ, మహాబూబ్‌బీ, లక్ష్మీదేవి, మురళిగౌడ్, జయన్నఆచారి, హరిసింహానాయుడు, పామయ్య, హరినాథ్, ఖలీల్, పరమేష్, షేక్షావలి, శీనివాసులు, మాభు తదితరులు పాల్గొన్నారు.

# కంపమల్లలో కార్డెన్ అండ్ సెర్చ్ అపరేషన్



**కోవెలకుంట్ల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**

నంద్యాల జిల్లావ్యాప్తంగా నేరాలను ముందస్తు అరికట్టి ప్రజల్లో భద్రతా వాతావరణాన్ని బలపరచాలని ప్రతి ప్రాంతంలో పోలీసుల సాన్నిధ్యం స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ అదేశాల మేరకు ఆదివారం ఉదయం తెల్లవారుజామున కోవెలకుంట్ల సర్కిల్ పరిధిలో కోవెలకుంట్ల, సంజామల, రెవనూరు పోలీస్ అధికారులు సర్కిల్ సిబ్బందితో కలిసి సమస్యాత్మకమైన కంపమల్ల గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ అపరేషన్ నిర్వహించారు. ఈసందర్భంగా పోలీస్ అధికారులు అనుమాన స్పద ప్రదేశాలు తనిఖీలు నిర్వహించడంతో పాటు రౌడీషీటర్లు, నేరచరిత్ర గల వారి ఇళ్ళల్లో సోదాలు నిర్వహించారు. అంతేకాకుండా గ్రామస్థులతో సమావేశం నిర్వహించి సైబర్ భద్రత, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలి ్పంచారు. పోలీస్ అధికారులు మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాల్లో అనుమాస్పదంగా తిరిగే వ్యక్తులు లేదా వాహనాలను గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

# కర్నూల్ టు విజయవాడ ఇంటర్సిటీ, కర్నూల్ టు విశాఖపట్నం, కర్నూల్ టు ముంబై సూరత్‌కు రైలు నడపాలి

: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)డిమాండ్



**కర్నూలు, ఫిబ్రవరి 8, ప్రభుతవార్త ప్రతినిధి :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఈరోజు గుత్తి పెట్రోల్ బంక్ దగ్గర కర్నూల్ టు డోన్ పోయే బస్ స్టాప్ లో సంతకాల సేకరణ జరిగింది. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర సహాయ కార్యదర్శులు చంద్రశేఖర్ దంభోళం శ్రీనివాసరావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు కర్నూలు నుండి హైదరాబాద్ కు ఇంటర్సిటీ రైలు నడపాలని ఆరోజులలో కమ్యూనిస్టు పార్టీలు ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేసిన సందర్భంగా రైల్వే అధికారులు కేసులు నమోదు చేయడం జరిగినది దాంట్లో భాగంగా కర్నూల్ టు హైదరాబాద్ హైదరాబాద్ టు కర్నూల్ ఇంటర్సిటీ రైలు ప్రతిరోజు నడుస్తూఉన్నది కొద్ది రోజులకే రాష్ట్రం విడిపోవడంతో విజయవాడ రాజధాని కేంద్రంగా మారడంతో కర్నూలు నగర ప్రజలకు మరీ యధావిధిగా కష్టాలు మొదలైనవి విజయవాడకు వెళ్లాలంటే బస్సు మార్గాన వెళితే 700 నుంచి ..1000 దాకా బస్ చార్జీ ఉన్నది లేదు ట్రైన్ కి వెళ్ళాలి అనుకుంటే డోన్ లేదా నంద్యాలకు వెళ్లాలి గత పది సంవత్సరాలుగా కర్నూల్ నగర ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పటికీ పార్టీ ప్రజాసంఘాలు ఆందోళన చేస్తున్నప్పటికీ పాలకులకు మాత్రం పట్టడం లేదు గత పది సంవత్సరాలుగా ఎంపీలకు మంత్రులకు పలు దఫాలు వినతి పత్రాలు అందించిన సమస్యపరిష్కారం కావడం లేదుఅని ప్రజల చేత సంతకాల సేకరణ చేసిన స్పందిం చేదాకా నిధులు కేటాయించే వరకు పోరాటాలు కొనసాగించాలని అన్నారు. జరిగినది కర్నూల్ టు విజయవాడ విజయవాడ టు కర్నూలు ఇంటర్సిటీ రైలు నడపాలని కాచిగూడ నుండి గుంటూరు దాకా వెళ్లే ప్యాసింజర్ రైలు ను విజయవాడ దాకా పొడిగించాలని మహబూబ్నగర్ నుండి విశాఖపట్నం వెళ్లే రైలు మహబూబ్నగర్ నుండి కర్నూలు దాకా పొడిగించాలని తుంగభద్ర రైలును కర్నూలు నుండి డోన్ దాకా పొడిగించాలని కర్నూలు నుంచి ఇండస్ట్రియల్ కారిడార్ మీదుగా ఓర్వకల్లును కలుపుకొని బేతంచెర్ల దాకా రైల్వే లైన్ పనులు ప్రారంభించాలని కర్నూల్ నుండి మంత్రాలయం వరకు రైల్వే లైన్ల పనులు ప్రారంభించాలని కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి రైల్వే శాఖ సహాయ మంత్రిగా ఉన్నప్పుడు తీసుకొచ్చినటువంటి రైల్వే బాక్సుల తయారీ పరిశ్రమను తక్షణమే ప్రారంభించాలని ప్రతి ఎక్స్‌ప్రెస్ రైలుకు పేదల ప్రయాణం చేసే విధంగా ముందర మూడు బాక్సులు వెనక సైడ్ మూడు బాక్సులు పేదల కోసం కేటాయించాలని అన్నారు ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో పార్టీ నగర కార్యవర్గ సభ్యులు భద్ర కుమార్ కృష్ణారెడ్డి మరియు సీనియర్ నాయకులు గిడ్డయ్య ఆచారి రామాంజనేయులు రబియా మజీద్ మియాట్రేడ్ ఆటో యూనియన్ నాయకులు ఈశ్వర్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.



## భళా వీరభద్ర..

**– నిలువెత్తు మైసూర్‌పాక్..భక్తులకు బహుపరాక్.. – కోసిగి జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన భారీ మైసూర్‌పాక్.. – వారం రోజుల పాటు కష్టపడి తయారు చేసిన వీరభద్ర..**



**కోసిగి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** జాతరకు వెళ్లే వారు తప్పని సరిగా తినుబండారాలతో పాటు తీపి పదార్థాలను కూడా తీసుకునేలా మిఠాయి అంగళ్లవాళ్లు మిఠాయిలను ఎంతో సుందరంగా తీర్చి దిద్ది అంగళ్లలో ఉంచుతారు.. ఇలాగే కోసిగి జాతర సందర్భంగా వీరభద్ర అనే దివ్యాంగుడు జాతరలోకి వచ్చే పర్యాటకులను ఆకట్టుకోవడం కోసం ఏకంగా 16 అడుగుల ఎత్తుగా మైసూర్‌పాక్‌ను తయారు చేసాడు.. చూసే వారు అమ్మో అతి పెద్ద మైసూర్‌పాక్ అంటూ లొట్టలేసుకుంటూ తీసుకుంటున్నారు..నిలువెత్తు మైసూర్ పాక్‌ను చూసిన వారు భళా వీరభద్ర అంటూ బహుపరాక్ చెందుతున్నారు.. ఇక మైసూర్ పాక్ గురించి తెలుసుకుందాం కోసిగికి చెందిన దివ్యాంగుడు వీరభద్ర మిఠాయిలు తయారు చేసేవాడు.. ఇందులో భాగంగా కోసిగిలో జరిగిన శ్రీరేణుక యల్లమాంబ రథోత్సవం సందర్భంగా ప్రత్యేక మిఠాయిని తయారు చేయాలని సంకల్పించి ఏకంగా 65 కిలోల శనగపిండి 65 కిలోల పంచదార, 5కిలోల నెయ్యితో పాటు గోడంబి, ద్రాక్షలతో 16 అడుగుల మేరకు మైసూర్‌పాక్‌ను వారం రోజుల పాటు ఇంటిల్లిపాటు కష్టపడి చేసినట్లు వీరభద్ర తెలిపారు.. అంతేకాక మధ్యలో మంత్రాలయం శ్రీ గురు రాఘవేంద్రస్వామి పీఠాధిపతి చిత్రాన్ని అమర్చడంతో చూసేవారికి ఎంతో భక్తితో పాటు ఆసక్తికరంగా మారింది.. దీంతో పోటీపడి ఈ మైసూర్‌పాక్‌ను కొనుగోలు చేయడం జరిగింది..తాను కష్టపడి తన ఇష్టదైవమైన శ్రీరాఘవేంద్రస్వామిని దృష్టిలో ఉంచుకుని ఈ మైసూర్‌పాక్‌ను తయారు చేసినట్లు, ఈ పనితనం తమ ఇంటిదైవమైన శ్రీరేణుకా ఎల్లమ్మకే చెందుతుందని తెలిపారు.. చూసిన వారంత అమ్మో మైసూర్‌పాక్ అంటూ భళా వీరభద్ర అనుకుని ముక్కుమీద వేలువేసుకోవడం పరిపాటైంది..

## జాతరలో తప్పిపోయిన బాలిక.. క్షేమంగా కుటుంబానికి అప్పగింత..

**– ఎల్లమ్మ తిరునాళ్లపై పోలీసుల ప్రత్యేక నిఘా..**



**కోసిగి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** కోసిగిలో జరిగే రేణుక ఎల్లమాంబ జాతర అంటేనే భక్తులు తండోప తండాలుగా హాజరై తమ మొక్కులను చెల్లించుకుంటారు.. ఇందులో భాగంగానే శనివారం రేణుక ఎల్లమ్మ మహా రథోత్సవం అత్యంత ఆహ్లాదకరంగా జరిగింది.. కాగా ఈ జాతరకు వచ్చే భక్తులు రాత్రి పూట ఈ ప్రాంతంలోనే నిద్రించి తమ మొక్కులను తీర్చుకుంటారు.. అయితే ఈ జాతరకు వచ్చిన వారులో ఒక కుటుంబానికి చెందిన బాలిక తిరునాళ్లలో తప్పిపోయింది.. తప్పిపోయిన బాలికను చాకచక్యంగా గుర్తించి ఎస్ఐరమేష్‌రెడ్డి నేతృత్వంలో పోలీసులు క్షేమంగా అప్పగించారు.. ఆదోని డివిజన్‌లోని హోలగుంద మండలం నెరనికి గ్రామానికి చెందిన పింజరి మోదీన్‌సాహెబ్ అనే వ్యక్తి తన భార్యతో, చెల్లెలుతో కలసి ఎల్లమ్మ జాతరకు వచ్చారు..అమ్మను దర్శించుకుని రాత్రి అక్కడనే నిద్రించారు.. రాత్రి వేళలో నిద్రలేచిన బాలిక చీకట్లో తప్పిపోయింది..జాతరలో వెతికిన ఆ బాలిక జాడ తెలియక పోవడంతో మోదిన్ సాబ్ స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసాడు.. అయితే ఆ బాలిక ఎటు వెళ్లాల్లో తెలియక కోసిగి బస్టాండ్ పరిసరాల్లో తిరుగాడుతుండగా గమనించిన పోలీసులు వెంటనే స్పందించి బాలిక గురించి ఆరా తీసి ఎస్ఐ రమేష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.. అప్పటికే బాలిక తప్పిపోయిన సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే బాలికను స్థానిక పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చారు.. బాలిక అన్న మోదిన్ సాబ్‌ను కూడా వెతికి తీసుకొచ్చి తప్పిపోయిన బాలికను వారి చెంతకు క్షేమంగా చేర్చారు.. దీంతో బాలిక అన్న పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు..

**ఎల్లమ్మ తిరునాళ్ల్లపై ప్రత్యేక నిఘా :-** ఎల్లమ్మ తిరునాళ్ల్లకు వచ్చే భక్తుల సొమ్ము చోరికి గురికాకుండా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసారు..సిఐ మంజునాథ్ ఆదేశాల మేరకు ఎస్ఐ రమేష్‌రెడ్డి ఎప్పటికప్పుడు తన సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఎక్కడ కూడా చోరి జరగకుండా జాగ్రత్తలు పాటిస్తు భక్తులపై నిఘా ఉంచారు..ఎక్కడ కూడా చిన్న దొంగతనం జరగకుండా తిరునాళ్లలో కలయతిరుగుతూ జాతరను పర్యవేక్షిస్తున్నారు.. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా వారి భక్తికి ఎలాంటి భంగం కలుకుండా వారి మొక్కులను పర్యవేక్షిస్తు ఎస్ఐ రమేష్‌రెడ్డి నిరంతరం నిఘా ఉంచారు..

## జర్నలిస్టుల హక్కుల సాధన కోసం పోరాటానికి సిద్ధం..

**: ఏపీ ఎమ్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.మద్దిలేటి**





**కర్నూలు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా నాలుగో స్థంభం మాత్రమే కాదు.. ప్రజల గొంతుక. అటువంటి జర్నలిస్టులు ప్రస్తుత సమాజంలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. మద్దిలేటి అన్నారు. శనివారం కర్నూల్ నగరంలోని శకుంతల కళ్యాణమండపంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ తొలి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా కన్వీనర్లతో పాటు ఇతర కార్యవర్గ సభ్యుల ఎంపిక పత్రాలను ఆయన నేతృత్వంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజల సమస్యలను తెలియజేసే వారూ జర్నలిస్టులే.. ప్రజలకు ప్రభుత్వ నిర్ణయాలను చేరవేసే వారూ జర్నలిస్టులే. కానీ ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఈ వృత్తి నేడు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోంది అనేది బాధాకరమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు భద్రత లేకుండా పనిచేస్తున్నారు. ఉద్యోగ స్థిరత్వం లేక ఇబ్బందులు పడుతున్నారు. తగిన పారితోషికం లేక ఆర్థిక కష్టాలు ఎదుర్కొంటున్నారు. ప్రమాదాలకు గురైనప్పుడు సరైన రక్షణ లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఏపీ ఎం ఎఫ్ మొత్తం ఐక్యంగా నిలబడి పోరాటం చేయాల్సిన అవసరం ఉంది అన్నారు. సమావేశానంతరం ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కర్నూలు జిల్లా యూనియన్ ఏర్పాటు కోసం 12 మంది సీనియర్ జర్నలిస్టులతో తాత్కాలిక కమిటీని నియమించారు. కమిటీ 30 రోజుల్లో సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని నిర్ణయించారు.ఏపీ ఎం ఎఫ్ కర్నూలు జిల్లా తాత్కాలిక కమిటీ ఇదే జిల్లా కన్వీనర్ గా ఎం. సాయికుమార్ నాయుడు,సహ కన్వీనర్లుగా కె. దేవేంద్ర, యు.కె. చంద్రశేఖర్, కె. మధుసూదన్ రావు,బి. వెంకటేశ్వర్లు , ఎం. మధు,కె. చంద్రశేఖర్, కె. రంగనాథం, సి.నందివాహన రెడ్డి, ఈ. సుధాకర్ గౌడ్, నరసింహ యాదవ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## రైతులు కందుల కొనుగోలు కేంద్రానికి రండి

**వెల్దుర్తి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ సమీపంలోని జాతీయరహదారి ప్రక్కన ఉన్న గోడౌన్‌లో కందుల కొనుగోలు కేంద్రం డిసీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.కందుల కొనుగోలు కేంద్రంలో యథావిధిగా రైతులనుంచి కొనుగోలు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే కొంటామన్నారు.రైతులు తమ కందులను శుభ్రంగా చేసుకొని తీసుకొని రావాలని మేనేజర్ షేక్షావలి కోరారు.

## ధర్మరక్షానిధి అభియాన్‌ను విజయవంతం చేద్దాం

**– మాళిగి భానుప్రకాష్**



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 8, ప్రభాతవార్తః** విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ధర్మరక్షనిధి అభియాన్ పేరుతో ఫిబ్రవరి 8 నుండి మార్చి 20 వరకు హిందూ సమాజం నుండి ధనాన్ని సంగ్రహించే కార్యక్రమాన్ని చేపట్టాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం జరిగిన కర్నూలు జిల్లా సమావేశంలో ప్రధాన వక్తగా పాల్గొన్న విశ్వహిందూ పరిషత్ ప్రచార ప్రసార విభాగం రాష్ట్ర కన్వీనర్ మాళిగి భానుప్రకాష్ పిలుపునిచ్చారు. ఏ సంస్థ కార్యకలాపాలు నిరంతరాయంగా నడవాలన్న అసంస్థకు ఆర్థికమైన బలం అవసరం విశ్వహిందూ పరిషత్ ప్రతిసంవత్సరం తన కార్యకలాపాలను నిర్వహించడానికి దేశవ్యాప్తంగా ధర్మరక్షనిధి అభియాన్ పేరుతో అశేష హిందూ సమాజనం నుండి నిధి సంగ్రహించే కార్య క్రమం చేపడుతుందన్నారు. విశ్వహిందూ పరిషత్‌లో పనిచేసే ప్రతికార్యకర్త తను మన ధనంలతో సంస్థ యొక్క పురోభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా కర్నూలు జిల్లా అధ్యక్షులు టీసీ మద్దిలేటి, రాష్ట్ర కోశాధికారి సందడి మహేశ్వర్, జిల్లా కోశాధికారి తుంగ రమేష్‌లు రూ.10 వేల చొప్పున ధర్మరక్షానిధిని సమర్పించారు. కర్నూలు సహకార్యదర్శి గాకరణం సుధాకర్‌తో పాటు సుబ్బయ్య, రాంప్రసాద్, నారాయణరెడ్డి, గోవిందు, ఆంజనేయులు తదితరులు నూతనంగా అయా బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఈపూరి నాగరాజు, సహకార్యదర్శులు గూగూరు గిరిబాబు, సంగు రాంబాబు, కోశాధికారి తుంగరమేష్, బజరంగ్ దళ్ తెలుగు భగీరథ, కో కన్వీనర్ చామిరాజు శివ, శివపురం నాగరాజు దేవరపోగు రామకృష్ణ పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రిదేవి దేవాలయ నూతన కమిటీ ఏర్పాటు



**నందికొట్కూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ గాయత్రిదేవి దేవస్థానం నూతన పాలకమండలి ఏకగ్రీవంగా ఏర్పాటు అయింది. పట్టణ అధ్యక్షులుగా చిత్తూరు సురేష్ కుమార్, దేవస్థానం అధ్యక్షులుగా వై.బాలకృష్ణ, కార్యదర్శిగా కె.రాజశేఖర్, గౌరవ అధ్యక్షులుగా కె.ప్రభాకర్‌రావు, వి.శ్రీనివాసశర్మ, ఉపాధ్యక్షులుగా కె.మురళీమోహన్‌రావు, కోశాధికారి వై.అచ్యుతరావు, గౌరవ సలహాదారులు వై.బాలప్రసాద్‌శర్మ, మల్లికార్జున రావుతో పాటు మరో 11 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. ఆదివారం స్తానిక శ్రీ గాయత్రి దేవస్థానంలో నూతన కమిటీ ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం వారు మాట్లడుతు మాపై నమ్మకంతో నూతన కమిటీని ఎన్నుకున్నారని ఆలయ అభివృద్ధికి కృషిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఇరుముడి తో శ్రీశైలం బయలుదేరిన శివస్వాములు



**ఆస్పరి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బినిగేరి గ్రామ కొండలలో శ్రీగిరి క్షేత్రం శివనామ శరణములతో మార్మోగింది. ఆదివారం శ్రీపంచ లింగేశ్వరస్వామి ఆలయ నిర్వహాకులు శ్రీనివాసనాయన రమదేవి దంపతుల ఆధ్వర్యంలో 21 మంది శివస్వాములకు ఇరుముడి కట్టారు. ముందుగా శ్రీపంచలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శివస్వాములకు ఇరుముడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు శివ స్వాములు 41 రోజు శివమాలను ధరించి ఎంతో భక్తిశ్రద్దలతో శివమాలతో నియమ నిష్టలతో పూజలను కొనసాగించి శివ స్వాములు ఇరుముడి కట్టుకొని తలపై ఉంచుకొని గ్రామ పురవీధుల గుండా శివనామ మంత్రంతో ఎంతో భక్తిశ్రద్దలతో శ్రీశైల భ్రమరాంభమల్లికార్జున స్వామి దర్శనానికై బయలు దేరారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు, సర్పంచ్ వెంకటేష్, నాగరాజు, మూకన్న, మూర్తి, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి




**ఆలూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** ఈ నెల 12న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. ఆదివారం జ్యోతిబస్ భవనంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేశంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన నరే ంద్రమోడీ కార్మీకులకు. కర్షకులకు ఇచ్చిన వాగ్దానాలను మరిచి కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాడని, 28 కార్మీకక చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చి కార్మీకుల హాక్కులను కాలరాస్తున్నాడని ఆయన విమర్శించారు. కావున 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మీకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రంలో ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శిపి.హానుమంతు, సిఐటియు జిల్లా నాయకులు నారాయణస్వామి, కృష్ణ పాల్గొన్నారు.

## నారాయణ ప్రైమ్ స్కూల్ ఉపాధాయునికి బెస్ట్ టీచర్ అవార్డు



**ఆస్పరి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆస్పరిలో ప్రైవేట్ నారాయణ ప్రైమ్ స్కూల్‌లో పనిచేస్తున్న నీలకంఠ అనే ఉపాధ్యాయునికి బెస్ట్ టీచర్ అవార్డు లభించడం చాల సంతోషకరంగ ఉందని స్కూల్ కరస్పాండెంట్ నరేష్ ఆచారి అన్నారు. ఆదివారం యుపిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా పరిషత్‌లో ఏర్పాటు చేసిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సభలో ఆలూరు నియోజకవర్గం లోని ఆస్పరి నుండి ఉత్తమ ఉపాధ్యయునిగా ఎన్నిక కాబడిన నీలకంఠ ను టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ, జిల్లా విద్యాధికారులు, యుపిఎస్ఎఫ్ రాష్ట్ర బృందం చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు మా స్కూల్ ఉపాధ్యాయునికి అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెలో భాగస్వాములు కావాలి

**– సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.అంజిబాబు పిలుపు**



**ఆదోనిలీగల్, పిబ్రవరి 08, ప్రభాతవార్త;** దేశవ్యాప్తంగా ఈనెల 12న చేపట్టే సమ్మెలో వీఆర్‌ఏలు భాగస్వాములు కావాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.అంజిబాబు పిలుపునిచ్చారు. వీఆర్‌ఏల సంఘం జిల్లా అధ్యక్షులు రాజు అధ్యక్షతన స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వీఆర్‌ఏల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు బి.రామాంజనేయులు, అంజిబాబు పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్‌ల వల్ల ఉద్యోగులకు, కార్మికులకు ఉండే హక్కులన్నీ పోతాయన్నారు. భవిష్యత్‌లో సమ్మె చేసే హక్కు కోల్పోవాల్సి వస్తుందని తెలియజేశారు. 29 రకాల కార్మిక చట్టాలను రద్దు చేస్తూ తెచ్చిన లేబర్ కోడ్‌లను అడ్డుకోవడం తప్పా మరొక మార్గం లేదన్నారు. ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీఆర్‌ఏల సమస్యలను పట్టించుకోవడంలేదని, సమస్యల పరిష్కారం కోసం ఈనెల 18వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ఆందోళనలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. వీఆర్‌ఏల సంఘం జిల్లా నాయకులు రాజు మాట్లాడుతూ వీఆర్‌ఏలు ఐక్యమత్యంతో ఆందోళనకు సిద్ధం కావాలని కోరారు. వీఆర్‌ఏలకు అనేక సమస్యలు ఉన్నాయని, సమస్యల పరిష్కారానికై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు రంగన్న, హనుమంతు, జయప్ప పాల్గొన్నారు.

## పగిడ్యాలలో శివనామస్మరణతో మారుమ్రోగిన పురవీదులు

**– శ్రీశైలం కాలినడకన బయలుదేరిన వందలాది శివస్వాములు**



**పగిడ్యాల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాలలో శివస్వాములు స్థానిక సర్వేశ్వర స్వాములవారి ఆలయంలో అధివారం మెట్లపూజ చేశారు. ఉరుముడితో కాలినడకన శ్రీశైల క్షేత్రమునకు కాలినడకన బయలు దేరారు. మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి శివస్వామి ఆధ్వర్యంలో వందలాది మంది ఆయన వెంట శివస్వాములు పురవీదులలో వెళ్తున్న నేపథ్యంలో శివనామస్మరణతో మారుమ్రోగాయి. వీరివెంట కుటుంబ సభ్యులు కొంతదూరం వెళ్లి సాగనంపారు. కొందరు వారివెంట పాదయాత్రలో పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని నెహ్రూనగర్, పాతకొండ ప్రాగటూరు, పాతముచ్చుమర్రి, కొత్త ముచ్చుమర్రి, బీరవోలు, సంకిరేణిపల్లె పగిడ్యాల, లక్ష్మాపురం, ప్రాతకోట, గణపురం గ్రామాల నుండి శివస్వాములు ఆయాగ్రామాల శివాలయాలలో ప్రత్యేకపూజలు చేసి ఇరుముడితో వందలాదిమంది శ్రీశైలం క్షేత్రమునకు కాలినడకన బయలుదేరివెళ్లారు. ఓం నమశివాయ అనే నినాదాలు ఆయా గ్రామాలలో మారు మ్రోగాయి.

## ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలులో కూటమి ప్రభత్వం విఫలం - సిపిఐ




**పగిడ్యాల, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త :** ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందనీ సిపిఐ మండల కార్యదర్శి అబ్దుల్ మజీద్ అరోపించారు. పగిడ్యాల మండలం ప్రాతకోట లోని సిపిఐ కార్యాలయంలో ఆధివారం ఏర్పాటు చేసిన సమావేశంలో అబ్దుల్ మజీద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా సూఫర్ సిక్స్‌లో భాగంగా 50యేళ్లకు ఫించన్ ఇస్తామనీ, 18నుండి 70యేళ్లవయసు కలిగిన ప్రతి మహిళలకు నెలకు 2వేలు, నిరుద్యోగులకు నిరుద్యోగభృతి ఇస్తామనీ వాగ్దానాలు ఎన్నికల సందర్భంగా చేశారనీ, అధికారంలోకి వచ్చాకా అమలులో మాత్రం శూన్యమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను చిత్తశుద్ధివుంటే అమలుచేయాలనీ అబ్దుల్ మజీద్ డిమాండ్ చేశారు. కలాంభాషా, రామకృష్ణ, అచ్చన్న, మాభాషా, బాబు పాల్గొన్నారు.

## ఈశ్వరుడి ఆలయ కలశ ప్రతిష్టాపనలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి...

**– ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్న ఈ.గోవిందగౌడ్**



**హొళగుంద, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుందలో ఈశ్వర గుడి కలశ ప్రతిష్టాపన కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈ.గోవిందగౌడ్ పాల్గొన్నారు. గ్రామంలో నిర్వహించిన ఈశ్వరస్వామి ఆలయ కలశ ప్రతిష్టాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో టీడీపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈ.గోవిందగౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు, శివస్వాములు ఈ.గోవిందగౌడ్‌ను శాలువా, పూలమాలలో ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులు, గ్రామపెద్దలతో కలిసి ఆలయ అభివృద్ధి, గ్రామ శ్రేయస్సు కోసం ప్రార్థనలు నిర్వహించారు. టీడీపీ సీనియర్ నాయకులు శంకరప్ప, టీడీపీ మాజీ మండల కన్వీనర్ వీరన్నగౌడ్, దిడ్డి నాగప్ప, దిడ్డి మల్లయ్య, రామాంజనేయులు, సిద్ధలింగప్ప, గ్రామపెద్దలు, శివస్వాములు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కలశ ప్రతిష్టాపన వేడుకకు మరింత శోభ చేకూర్చారు. భక్తి వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

**– నూతన గృహ ప్రవేశ వేడుకల్లో..... పాల్గొన్న ఈ.గోవిందగౌడ్**



ముద్దటమాగి గ్రామానికి చెందిన కె.ఆనంద్ నూతన గృహ ప్రవేశ వేడుకల్లో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవిందగౌడ్, నాయకులు పాల్గొన్నారు. టీడీపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈ.గోవింద్‌గౌడ్, యువ నాయకులు ఈబీజీ రాజేంద్రగౌడ్, వీరన్నగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై గృహ యజమానిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ సీనియర్ నాయకులు శంకరప్ప దిడ్డి నాగప్ప, దిడ్డి మల్లయ్య, యువ నాయకుఉడు జనసేన పార్టీ కన్వీనర్ అశోక్, పెద్దహ్యాట మల్లయ్య, మైనార్టీ అధ్యక్షులు ముల్లా మోయిన్, యువ నాయకులు దిడ్డి తిక్కస్వామి, దిడ్డి మల్లి, కోగిలతోట రంగన్న, జనసేన యువ నాయకుడు వెంకటేష్, టీఎన్ఎస్ఎఫ్ మల్లి, సింధువాళం క్రిష్ణ, చాకలి వీరేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి మరింత శోభ చేకూర్చారు.

## విస్తరణలో గుర్తించబడని ఆస్తిదారులు ముందుకు రావాలి

**– ఎన్‌హెచ్ 340–సీ రహదారి విస్తరణ వేగవంతం – యాజమాన్య పత్రాలతో నగరపాలక సంస్థను సంప్రదించాలి – నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్**



**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్తః** నగరంలోని దామోదరం సంజీవయ్య సర్కిల్ నుండి ఎస్ఎస్ గార్డెన్ వరకు జాతీయ రహదారి 340–సీ విస్తరణ పనుల్లో భాగంగా కొన్ని ఆస్తుల యాజమాన్యం గుర్తించబడని పరిస్థితి ఉన్నందున సంబంధిత యజమానులు లేదా వారి చట్టబద్ధ వారసులు నగరపాలక సంస్థను సంప్రదించాలని కమిషనర్ పి విశ్వనాథ్ ఆదివారం తెలిపారు. రహదారిని వంద అడుగుల విస్తరణతో అభివృద్ధి చేయనున్న నేపథ్యంలో ప్రభావిత ఆస్తులకు బదిలీలు చేయగల అభివృద్ధి హక్కులు (టీడీఆర్‌లు) మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. కొన్ని ఆస్తుల యాజమాన్య వివరాలు పూర్తిగా లభించకపోవడంతో సంబంధిత యజమానులు లేదా వారసులు తమ టైటిల్ డీడ్‌లు ఇతర పత్రాలతో నగరపాలక సంస్థ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. ఇప్పటికే సమ్మతి ఇచ్చిన వారు విధి విధానాల ప్రకారం గిఫ్ట్ డీడ్ నమోదు పూర్తిచేసుకొని అనంతరం డీటీఆర్ బాండ్లను పొందాల్సిందిగా కోరారు. యాజమాన్యం గుర్తించబడని ప్రభావిత భూములు/ ప్లాట్లుః జోహరాపురం గ్రామ సర్వే నం.109లోని ప్లాట్ నంబర్లు 19,26,27,2830, 31,32,109, 110, 111, 112, 113,114,148,149,150,151,152, సర్వేనం.114లోని ఖాళీ స్థలం, సర్వేనం.100లోని ప్లాట్ నంబర్లు 9,10, సర్వేనం.106/1, 106/2లోని ఖాళీ స్థలం, సర్వేనం.117లో ఖాళీ స్థలం, సర్వేనం.135లోని ప్లాట్ నం.53,54,55,56. కల్లూరు గ్రామ సర్వే నంబర్ 663/బి, 669/బిలోని ప్లాట్ నం.1, 5, 31, సర్వే నం.660/సిలోని ప్లాట్ నంబర్లు 11, 12, 26, 27, 36, 42, సర్వేనం. 664/బిలో ప్లాట్ నంబర్లు 1, 2, 3, 4, 26, 29, సర్వేనం. 663/ఎలోని ప్లాట్ నంబర్లు 168, 176, సర్వేనం.661/బిలోని ప్లాట్ నంబర్లు 1, 2, 3, 4, 5 నంబర్లు.

# నల్లమల ఘాట్ రోడ్ లో గూడ్స్ వాహనాలపై.. పోలీసుల ఆంక్షలు..!

: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భారీ వాహనాలు నిషేధం
: 14, 15, తేదీలలో అటవీశాఖ టోల్గేట్ల దగ్గర రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు
: ఆత్మకూరు డిఎస్పి ఆర్. రామాంజి నాయక్



**ఆత్మకూరు ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** శ్రీశైల పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా నల్లమల ఘాట్ రోడ్ ట్రాఫిక్ నియంత్రించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చొరవ తీసుకొని విజయవాడ,గుంటూరు వైపు వెళ్లే గూడ్స్ వాహనాలను ఈనెల9 తేదీ నుంచి 18వ తేదీ వరకు గూడ్స్ వాహనాలను నంద్యాల,గిద్దలూరు మీదుగా దారి మళ్లించినట్లు ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్, ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఆత్మకూరు డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో. ఈ సందర్భంగా మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ శరన్ ఆదేశాలతో శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని లక్షలాదిమంది భక్తులు శ్రీశైలానికి పాదయాత్ర, వాహనాల ద్వారా భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆశీస్సుల కోసం వెళ్తున్న నేపథ్యంలో ఘాట్ రోడ్లో ట్రాఫిక్ జామ్ నియంత్రణ చేపట్టేందుకు భారీ గూడ్స్ వాహనాలను నంద్యాల,గిద్దలూరు మీదుగా దారి మళ్లించినట్లు వారు తెలిపారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. వాహనదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే 14, 15 తేదీలలో దోర్నాల, బైర్లూటి ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద 24 గంటలు వాహనాలకు అనుమతి ఇచ్చామని, టోల్ ఫీజు కూడా చెల్లించనవసరం లేదని తెలిపారు. మల్లికార్జున స్వామి ఆశీస్సులు తీసుకొని తిరుగు ప్రయాణంలో వాహనాలను అతివేగంగా నడపకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ సత్యనారాయణ రెడ్డి మీడియా ద్వారా వాహనదారులకు కోరారు ఆత్మకూరు ప్రాంతంలో జాతీయ రహదారి 340 సి పై రోడ్డు ప్రమాదాల పోలీస్ శాఖ పనిచేస్తుందని ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి తెలియజేశారు మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని పిల్లాపాపలతో సుఖ సంతోషాలుగా భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ఉండాలని అర్బన్ సిఐ మహేశ్వర్ రెడ్డి చెప్పారు ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# గూడూరులో ట్రాఫిక్ నియంత్రణలపై చర్యలు లేవా ..!

- ఇబ్బందుల్లో ప్రయాణీకులు

**గూడూరు,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మండల కే ంద్రమైన గూడూరు పట్టణంలో పెరిగిన ట్రాఫిక్ సమస్యలతో ఇటు ప్రయాణీకులు,అటు స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలపై అనేక పర్యాయాలు స్థానిక పోలీసులు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుపోయినా పట్టించుకునే నాధుడే కరువయ్యారనే చెప్పాలి. దీంతో ప్రతి రోజు గూడూరు పట్టణ ప్రధాన రహదారైనా పాతబస్టాండు కూడలిల్లో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలతో స్థానికులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. రహదారి ఇరువైపుల చిరు వ్యాపారులతో పాటు ఇదే మార్గానే క్రిమిసంహార మందులు,ఎరువుల డీలర్లు దుఖాణాలకు ప్రతి రోజు వచ్చే సరుకుల ఆన్లోడింగ్లన్నీ రోడ్లపై జరగడం కూడా ట్రాఫిక్ సమస్యలు తీవ్ర తరం అవుతున్నాయి. ఇలా ఎవరికి వారు వారి వ్యాపారాలను సాగించేందుకు ప్రధాన



రహదారులను కే ంద్రంగా మార్చుకోవడంతో ట్రాఫిక్ సమస్యలు అధికమతున్నాయి. ఇవే గాక ఇదే మార్గాన వెళ్లే రవాణా రాక పోకలు కూడా జోరుగా సాగుతున్నడంతో ఈ మార్గంలో ఎప్పుడు ఎలాంటి ప్రమాద సంఘటనలు జరుగుతాయోనన్న భయం నీడన ప్రయాణీకులు గమ్యస్థానాలను చేరుకోవాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. దీంతో ప్రయాణీకులు రోడ్డు దాటేందుకు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని దాటాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా వీటి గురించి స్థానిక పోలీసులు తమ కేమి పట్టనట్లుగా వ్యవహరించడంపై స్థానిక ప్రజలు పోలీసు చర్యలపై పెదవిరుస్తున్నారు. దీంతో గూడూరు పట్టణంలో రోజు రోజు ట్రాఫిక్ సమస్యలు తీవ్రతరం అవుతున్నాయి. ఇప్పటికైనా స్థానిక పోలీసులు స్పందించి ట్రాఫిక్ నియంత్రణపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**తుగ్గలి,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముక్కెళ్ళ గ్రామంలో శ్రీశ్రీశ్రీ మస్తానయ్య స్వామి ఉరుసు మహోత్సవం సంధర్భంగా అంతర్ రాష్ట్రస్తాయి బండలాగుడు పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామ పెద్దలతో కలిసి బండలాగుడు పోటీలు ప్రారంభించారు. ఎమ్మెల్యేకు సర్పంచ్ గౌరవ సలహాదారుడు రామచంద్ర, బాలన్న, జైచంద్ర,వెంకటేష్, మునిరాజ్, గిరిప్రసాద్లతో పాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యేకు శాలువలు వేసి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీశ్రీ మస్తానయ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. విజేతలకు గ్రామ పెద్దలు, కమిటీ నిర్వాహకులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ సొసైటి డైరెక్టర్ వై.వి.ప్రభాకర్రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తిరుపాల్నాయుడు, ఎద్దులదొడ్డి శ్రీనువాస్గౌడ్, మారెళ్ళ వెంకట్రాముడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోకులం షెడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే



**నందికొట్కూరు,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్డును నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి, పాణ్యం టిడిపి యువ నాయకుడు గౌరు జనార్దన్రెడ్డి గోవుకు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన చెక్కులను వారు లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ వీరం ప్రసాద్రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్రెడ్డి, సొసైటి చైర్మన్ హరిసర్వోత్తమరెడ్డి, క్లస్టర్ ఇన్చార్జ్ ఉదయ్కిరణ్రెడ్డి, మాజీ సర్పంచ్ ఖలీలుల్లాబేగ్, లక్ష్మణ్యాదవ్, జయాకర్, రాఘవేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మెగా జాబ్మేళా కు విశేష స్పంధన :** పట్టణంలోని మార్కెట్యార్డులో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్రశివానందరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి, నియోజకవర్గం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్మేళా కు విశేష స్పంధన లభించింది.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

- సీఐ వేణుగోపాల్



**దేవనకొండ, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త;** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని దేవనకొండ సీఐ వేణుగోపాల్ హెచ్చరించారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో సీఐ విలేకరులతో మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, పేకాట, జూదం, గుట్కా, అక్రమ మద్యం సరఫరా, కర్ణాటక మద్యం సరఫరా చేసే వారు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మండలంలోని గ్రామాల్లో రౌడీ షీటర్లు గొడవలు, ఘర్షణలకు దూరంగా ఉండి ప్రశాంతమైన జీవనం గడపాలన్నారు. ఎవరైనా అల్లర్లు, గొడవలు సృష్టిస్తే కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ప్రజలకు సమస్యలు ఉంటే నేరుగా తనదృష్టికి తీసుకురావాలన్నారు.

# ప్రజా ఫిర్యాదుల స్వీకరణ రద్దు

- నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్

**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** నగరపాలకలో సోమవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని రద్దుచేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ ఆదివారం తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మంత్రులు, సెక్రెటరీలు, శాఖాధిపతులతో నిర్వహించే కీలక కాన్ఫరెన్స్ నేపధ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. నగర ప్రజలు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీలో గోనెగండ్ల జట్టు విజయకేతనం..

- ట్రోఫీ కప్ను అందించిన ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి
- ద్వితీయ స్థానంలో నిలిచిన కోసిగి జట్టు..



**కోసిగి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** కోసిగి రేణుక ఎల్లమ్మ జాతర సందర్భంగా కోసిగిలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి కబడ్డీపోటీలలో గోనెగండ్ల జట్టు ప్రథమ స్థానంలోనిలిచి విజయకేతనం ఎగరవేసింది.. అయితే కోసిగి జట్టు ద్వితీయ స్థానానికే పరిమితం అయింది..కోసిగి ఓమ్ టీమ్స్ ఆధ్వర్యంలోనిర్వహించిన ఈ కబడ్డీ పోటీలకు సుమారు 40 జట్లు పాల్గొన్నాయి..స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలోరెండు రోజుల పాటు హోరాహోరీగా తలపడ్డాయి.. కాగా శనివారం జరిగిన చివరి మ్యాచ్కు సంబందించి ఉత్కంఠ భరితంగాకొనసాగింది..గోనెగండ్ల జట్టు, కోసిగి జట్టుల మధ్య ఈ కబడ్డీ పోటీ ఉత్కంఠంగా కొనసాగింది.. ఈ పోటీను తిలకించడానికి ఇంచార్జీరాఘవేంద్రరెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానింపబడ్డారు.. పోటీ అయిపోయే వరకు అక్కడే ఉండి చివరి దాకా కబడ్డీ పోటీలను చూసారు..ఇరు జట్ల మధ్య జరిగిన హోరాహోరీ పోరులో చివరికి గోనెగండ్ల జట్టు విజయకేతనం ఎగరవేసింది.. దీంతో గెలుపొందిన వారికి మంత్రాలయం ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి రూ.20వేల నగదు బహుమతితో పాటు ట్రోఫీ కప్ను జట్టుకు అందజేసాడు.. అలాగేద్వితీయ స్థానంలో నిలిచిన కోసిగి జట్టుకు రూ.15ల నగదుతో పాటు ట్రోఫీ కప్ను వారికి అందజేయడం జరిగింది..ఈ పోటీలలోఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సిఐ మంజునాథ్ నేతృత్వంలో ఎస్ఐ రమేష్రెడ్డి పోలీసు బందోబస్తును నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి, ముత్తారెడ్డి, మార్కెట్యార్డు చైర్మన్ నర్సారెడ్డి,సొసైటి అధ్యక్షులు నాడిగేని అయ్యన్న, జ్ఞానేష్, వక్రాణి వెంకటేశ్వర్లు, తోవిరామకృష్ణ, పాల్గొన్నారు..



# కర్నూలులో రెసోనెన్స్.. ప్రారంభం




- ఇరువై ఐదేళ్లుగా ఐఐటి, జేఈఈ, నీట్పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు

**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా 25 ఏళ్లగా ఐఐటి,జేఈఈ, నీట్పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్న రెసోనెన్స్ ఇప్పుడు తమ విద్యాసేవలను రాయలసీమకు విస్తరించింది. ముఖ్యఅతిధులుగా విచ్చేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు, పారిశ్రామిక వేత్త మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, సీనీనటులు పద్మశ్రీ బ్రహ్మానందం ఈ నూతన క్యాంపస్ను ప్రారంభించారు. ఈమేరకు కర్నూలులోని సోమిశెట్టి తనిష్ కన్వెన్షన్లో రెసోనెన్స్ స్కూల్స్, రెసోనెన్స్ కళాశాలల గ్రాండ్ లాంచ్ జరిగింది. ఈసందర్భంగా రెసోనెన్స్ విద్యాసంస్థల (ఏపీ,తెలంగాణ) విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ హైదరాబాద్లో ఏడేళ్లుగా తిరుగులేని విజయాలు నమోదు చేస్తున్నామన్నారు. అదే విద్యాప్రమాణాలతో కర్నూలు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన ఫలితాల అధారిత కేరిర్ ఓరియంటేడ్ అభ్యాస వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా అడుగు వేశామన్నారు. హైదరాబాద్కు చెందిన సబ్జెక్ట నిపుణులైన అధ్యాపకులు పాఠ్యప్రణాళిక అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన స్టడీ మెటీరియల్స్ అందుబాటులో కలవన్నారు. ఈసందర్భంగా కేజేఆర్ విద్యాసంస్థల చైర్మన్ కేజే రెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన విద్యావిధానాలు రాయలసీమ విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలనే విజన్లో భాగంగానే రెసోనెన్స్ కర్నూలుకు తీసుకవచ్చినట్లు తెలిపారు. వేలాది మంది విద్యార్థులు టాప్ ర్యాంకులు సాధించడంలో తోడ్పడిన క్రమబద్ధమైన విద్యాకార్యక్రమాలు, నిపుణులైన అధ్యాపకులు, క్రమశిక్షణతో కూడిన అభ్యాస వాతావరణం, బోధన పద్దతులు కలవన్నారు. జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో విజయం సాదించడానికి అవసరమైన జ్ఞానం, ఆత్మవిశ్వాసం, సరైన మార్గదర్శకత్వంతో వారిని శక్తివంతులుగా తీర్చి దిద్దేందుకు కట్టుబడి ఉన్నామన్నారు.

# రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు.. బడ్జెట్లో 8 వేల కోట్లు కేటాయించాలి

- సీమ ప్రాజెక్టులపై వివక్ష వద్దు : బొజ్జా దశరథరామిరెడ్డి



**నంద్యాల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాయలసీమ వ్యవసాయ అభివృద్ధికి కీలకమైన ఎస్ఆర్బిసి, తెలుగుగంగ, గాలేరు నగరి, హంద్రీనీవా వంటి సాగునీటి ప్రాజెక్టులు నాలుగ దశాబ్దాలు గడిచినా ఇప్పటికి పూర్తికాకపోవడం దురదృష్టకరమని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి అవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యవసాయ యోగ్యమైన భూమిలో 42 శాతం రాయలసీమలో ఉన్నప్పటికి సాగునీటి నిధుల కేటాయింపులో తీవ్ర అసమతుల్యత కొనసాగుతుందని పేర్కొన్నారు. ఆదివారం ఆయన సమితి కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ అంచనాల ప్రకారం రాయలసీమలో ఉన్న పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ప్రాజెక్టుల అధునీకరణ సుమారు రూ.60, వేల కోట్ల నిధులు అవసరముందని ఆయన తెలిపారు. అయితే గత పదిసంవత్సరాల్లో సగటున ప్రతిసంవత్సరం ఖర్చుచేసింది కేవలం రూ.1,508 కోట్లు మాత్రమే అన్నారు. ఈవిధంగా నిధులు కేటాయిస్తే ప్రాజెక్టు నిర్మాణ వ్యయాలు పెరగవని ఉహించినా కూడ రాయలసీమ ప్రాజెక్టులు పూర్తికావడానికి ఇంకా 40 సంవత్సరాలు పట్టే పరిస్థితి ఉందన్నారు. ఈనేపధ్యంలో 2026-27 బడ్జెట్లో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు కనీసం రూ.8 వేల కోట్లు కేటాయించి ఒకేసంవత్సరంలో 5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా డిస్ట్రిబ్యూటరీలు పంట కాల్వల నిర్మాణాలు, పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. అలాగే గుండ్రేవుల,వేదవతి, ఆర్డీఎస్ నిర్మాణాలకు పీఏబిఆర్, హంద్రీనీవా, గాలేరునగరి, తెలుగుగంగ, ప్రాజెక్టుల్లోఉన్న పెండింగ్ పనులు పూర్తిచేయడానికి గోరుకల్లు, అలగనూరు, అన్నమ్మయ్య ప్రాజెక్టుల మరమ్మత్తులకు, ఎస్ఆర్బిసి కాల్వలో 22 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో నీటిని తరలించి గోరుకల్లు రిజర్వాయర్కు తీసుకురావడానికి ఉన్న అడ్డంకులన తొలగించడానికి కలిపి సుమారు రూ.6,750 కోట్లు కేటాయించాలని కోరారు. రెండు తెలుగు రాష్ట్రాల సంక్షేమం కోసం కలిసి పనిచేస్తున్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండు రాష్ట్రాల ప్రయోజనకరమైన గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లెందుకు క్రీయాశీలకంగా వ్యవహారించాలని కోరారు. కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, నందిరైతు సమాఖ్య అధ్యక్షులు బెక్కం రామసుబ్బారెడ్డి, న్యాయవాది అసదుల్లా, భాస్కర్రెడ్డి, జానో జాగో మహబూబ్ బాష, బిజ్జల క్రిష్ణమోహన్రెడ్డి, రాఘవేంద్రగౌడ్, పట్నం రాముడు, మహమ్మద్ పర్వేజ్ నిట్టూరు సుధాకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేస్టేషన్లో.. మరుగుదొడ్ల మూత్ర విసర్జన పైపులైన్ లీకేజీ..

- కంపు కొడుతున్న దుర్వాసన
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని రైల్వేశాఖ అధికారులు



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని రైల్వేస్టేషన్లో ప్రయాణికుల సౌకార్యర్థం ఏర్పాటు చేసిన ఉన్నత శ్రేణి విశ్రాంతి గది మరుగుదొడ్ల వద్ద పైపులు లీకేజీ కావడంతో మూత్ర విసర్జన బయటకు వచ్చి దుర్వాసన వస్తోంది. గత కొన్ని రోజులుగా ఇలా కొనసాగుతున్నా మరమ్మతులు చేసేయాల్సిన రైల్వే ఉన్నతాధికారులు, సంబంధిత స్టేషన్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. కానీ ఆదర్శ స్టేషన్గా రూపురేఖలు దిద్దుకుంటున్న నేపథ్యంలో ఆదోని రైల్వేస్టేషన్లో దుర్వాసనతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. నూతన స్టేషన్ నిర్మాణం పనుల నిమిత్తమై వస్తున్న కార్మికులు గానీ, రైల్వే అధికారులు కానీ చాలా ఇబ్బందులు పడుతున్నారు. మరుగుదొడ్ల నుంచి లీకై వచ్చే మల, మూత్ర విసర్జన ఇటు సైకిల్ స్టాండు వ్యక్తులకు, అటువైపు వస్తున్న ప్రయాణికులు, స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బందికి గానీ చాలా ఇబ్బందులకు గురి చేస్తోంది. ఇప్పటికైనా మరుగుదొడ్ల లీకేజీ పైపులు తక్షణమే మరమ్మతులు ఏసి దుర్వాసనను అరికట్టాల్సిన బాధ్యత రైల్వే అధికారులపై ఉందని ప్రయాణికులు కోరుతున్నారు. రైల్వే ప్రయాణికుల భద్రత ప్రధాన ధ్యేయమంటున్న రైల్వేశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# పిలిస్తే పలికే తల్లిగా శ్రీ ముత్యాలమ్మవ్వ..!

- భక్తుల ఇలవేల్పుగా అమ్మవారు...



**మద్దికెర, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త;** గుంతకల్ జి.కొట్టాల గ్రామంలో వెలిసిన శ్రీ ముత్యాలమ్మవ్వకు ఆదివారం వారపు పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కోరికలు నెరవేరిన వారు బోనాలలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయ నిర్వాహకులు, పూజారి ముత్యాల గంగరాజుస్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, పూజారి ముత్యాల గంగరాజుస్వామి మాట్లాడుతూ ఆది, మంగళ, శుక్రవారాల్లో ముత్యాలమ్మవ్వ వారికి భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. కోరికలు నెరవేరిన భక్తులు ఆలయం వద్ద అమ్మవారికి బోనాలతో ప్రసాదం సమర్పిస్తారని, ఒడిబియ్యంతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారని చెప్పారు. బక్తుల ఆరాధ్య దైవంగా, పిలిస్తే పలికే తల్లిగా శ్రీ ముత్యాలమ్మవ్వ వెలుగొందుతున్నారని తెలిపారు.

# వైఎస్ఆర్సిపి నాయకుని తల్లికి నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే



**బనగానపల్లె ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** మండలంలోని చెర్లొకొత్తూరు గ్రామ సర్పంచ్ ఒంటెద్దు చిన్నపరెడ్డి గారి తల్లి ఒంటెద్దు ఆది లక్ష్మమ్మ( 65) మృతిచెందిన విషయాన్ని తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైయస్ఆర్సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి లు వారి స్వగృహానికి వెళ్లి మృత దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మరో శ్రీశైలంగా వెంకటాపురం..!

: శ్రీశైలం పాదయాత్రగా వెళ్లే భక్తులకు వాహనదారులకు ఈ గ్రామమే విడిది
: ఉమ్మడి జిల్లాలలో శ్రీశైలం వెళ్లాలంటే ఈ గ్రామ దర్శనం తప్పనిసరి
: అడవి మార్గంలో అధిక సంఖ్యలో తరలి వెళ్తున్న శివభక్తులు



**ఆత్మకూరు ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** శ్రీశైలం పుణ్యక్షేత్రం దేశంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన దివ్య క్షేత్రంగా పేరుగాంచింది అక్కడ వెలిసిన భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆశీస్సుల కోసం దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల ప్రజలు శివ భక్తులు వాహనాదారులు ప్రతిరోజు నిత్యం ఆత్మకూరు మీదిగా శ్రీశైలం చేరుకుంటారు ఈ నేపథ్యంలోని మహాశివరాత్రి, ఉగాది బ్రహ్మోత్సవాల సందర్భంగా మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్ర, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాష్ట్రాలకు చెందిన ఎంతోమంది భక్తులు నల్లమల అడవి ప్రాంతంలోని ఎన్నో సంవత్సరాల నుంచి పాదయాత్రగా తరలి వెళ్తారు ప్రస్తుతం మహాశివరాత్రి పండుగను పురస్కరించుకునేందుకు పాదయాత్రగా భక్తాదులు శ్రీశైలం బయలుదేరిన విషయం అందరికీ తెలిసిందే అడవి మార్గంలో 45 కి మీటర్లు పాదయాత్రగా వెళ్లాల్సి ఉంది మరో శ్రీశైలం తలపించే విధంగా నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని వెంకటాపురం గ్రామం నిలిచిందని చెప్పవచ్చు రెండు తెలుగు రాష్ట్రాల శివ భక్తులు శ్రీశైలం పాదయాత్రగా వెళ్లేందుకు వాహనాల ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఆటోలలో వెంకటాపురం చేరుకొని అక్కడి నుంచి పాదయాత్ర ప్రారంభించనున్నారు ఒకప్పుడు శ్రీశైలం దివ్య క్షేత్రానికి వెంకటాపురం గ్రామపంచాయతీ గా ఉండేదని శివ భక్తులు తెలియజేస్తున్నారు భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో వెంకటాపురం మరో శ్రీశైలం గా నిలిచిందని భక్తాధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఆత్మకూరు అర్బన్ సీఐ, ఓ. మహేశ్వర్ రెడ్డి, ఆధ్వర్యంలో పటిష్ట భద్ర శ్రీశైలం పుణ్యక్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వేల సంఖ్యలో తరలి వెళ్తున్న భక్తాదులకు వాహనాదారులకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ శరన్ ఆత్మకూరు డిఎస్పి ఆర్. రామాంజి నాయక్ ఆదేశాలతో వెంకటాపురం గ్రామంలో ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ.మహేశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో పటిష్టమైన భద్రత ఏర్పాటు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టేందుకు ముందస్తు చొరవ తీసుకున్నారు

